


పద్మశ్రీ వారి

ప్రాణమిత్రులు

నిర్మాత...వి. వెంకటేశ్వర్లు దర్శకత్వం...పి. పుల్లయ్య

శ్రీ ఫిలింస్ రిలీస్

ప్రాణ మిత్రులు

కథా సంగ్రహం

నౌకా వ్యాపారం చేస్తున్న రాయణంగారి కుటుంబంలో మూడవ తరం యజమాని బాబు. అతని తల్లి జగదాంబ. ఈ మూడు తరాలను సేవిస్తూ వస్తున్న దివాను వ్యాపారమంతా చూస్తుంటాడు. చిన్న — ఆ ఇంట్లో నౌకరు, బాబు, చిన్న ఒక తల్లి కడుపున పుట్టకపోయినా, ఒక తల్లిపాలు తాగి పెరిగారు. వాళ్ళ అన్యోన్యత లెక్కగట్టలేము. చిన్నమీద ఈగ వాలితే సహించలేడు బాబు. అవసరమైతే తన ప్రాణాలు సహితం బాబు కోసం అర్పించడానికి సిద్ధపడే రకం చిన్న. వాళ్ళిద్దరూ జగదాంబకు రెండు కళ్ళు.

ప్రాణమిత్రులిద్దరికీ, విలాసాలకు, వినోదాలకు వేళా పాళా వుండదు. హార్బరులో పంతులమ్మ, పార్వతిని చూస్తారిద్దరూ. బాబుకోర్కె మీద చిన్న పార్వతిదగ్గరకు వెళ్ళి, ఆమె యెడమచెయ్యి రుచిచూసి వస్తాడు. బాబు ఎగతాళిచేస్తాడు. ప్రతి విషయానికి అడ్డుపడుతున్న చిన్నను ఎలాగైనా తప్పించాలని చూస్తుంటాడు దివాను.

ఓడలు రెండింటిని కౌలుకిస్తున్నట్లు 'నటించి బాబు సంతకం తీసుకోవాలనుకుంటాడు దివాను. కాని మోసాన్ని గ్రహించి తెలివిగా తప్పిస్తాడు చిన్న. దానితో నిప్పులు కక్కుతాడు దివాను. బాబు యిది సహించలేక చిన్నను తన యావదాస్తికి సర్వాధికారిని చేస్తాడు. దివాను యీ అవమానాన్ని భరించలేకపోతాడు. వెంటనే జగదాంబతో జరిగిందంతా చెప్పి ఇక సెలవు ఇప్పించమంటాడు.

జగదాంబ మనస్సు బాధపడుతుంది. చిన్న లేకపోతే బాబు దారి కొస్తాడనుకుంది. అందుకే వెంటనే చిన్నను పిలిపించి, ఎంతడబ్బు అయినాసరే తీసుకొని బాబును వదలి వెళ్ళమని వేడుకుంటుంది. బాబు బాగుకోసం ఏమన్నా త్యాగం చెయ్యగలను, అని చిన్న బయలు దేరతాడు. అధికారపత్రం వ్రాసి తీసికొచ్చిన బాబు చిన్న వెళ్తానంటే

బాధపడ్తాడు. కొడ్తాడు, తిడతాడు. ఆఖరికి ఒట్టుపెట్టి వెళ్ళమని ఆజ్ఞాపిస్తాడు. చేసేదిలేక, చిన్న, బాబు కాళ్ళమీద పడతాడు. జగదాంబ వాళ్ళ అన్యోన్యతను గ్రహించి ఎవ్వరూ వెళ్ళనవసరం లేదంటుంది.

చిన్న, హార్బరు ఆఫీసు మేనేజరు, వీలైతే చిన్నమీద దెబ్బతీయాలని చూస్తుంటాడు దివాను. అక్షరజ్ఞానంలేని చిన్న అంతపెద్ద ఆఫీసును ఎలా నెట్టుకురాగలడు? అందుకే ఆలోచించి రాత్రిపూట హార్బరు వర్కర్లకి పాఠాలు చెప్పే పంతులమ్మ పార్వతి దగ్గరకి చేరతాడు. చిన్న అమాయకత్వము, పట్టుదల చూసి పార్వతి తన మనస్సర్పించుకుంటుంది. కాని చిన్న ధ్యాసంతా చదువుమీదే. తను గొప్పవాడు కావాలి, బాబు పేరు నిలబెట్టాలి.

బాబును వశపరచుకుంటే చిన్నను తొలగించుకోవచ్చని దివాను 'కళావరు రాణి' అనే నాట్యకత్తెను బాబుకు ఎరవేస్తాడు. సంగతి గ్రహించి చిన్న రాణిని బెదిరించి, ఆఫీసు డబ్బు పదివేలిచ్చి పంపించి వేస్తాడు. ఒక రోజు పార్వతి చిన్నను ప్రేమిస్తోందని బాబు తెలుసుకుంటాడు. బాబు, చిన్నని తమాషాగా ఏడిపించాలనుకొని పంతులమ్మను తనకిచ్చి పెళ్ళిచెయ్యమంటాడు. ఎగిరిగంతేసి పార్వతిదగ్గర కెడ్తాడు చిన్న. బాబు కోర్కెను చెప్తాడు. అవమానంతో కుంగిపోతుంది. అంత వరకూ ఉన్న ప్రేమ, ఆదరణ, ఒక్కసారి విరిగిపోతాయి.

ఏలాగైనా చిన్నని, పడగొట్టాలని చూస్తున్న దివాను హార్బరు వర్కర్లను బోనసులు అడగమని పురిగొల్పుతాడు; లేకపోతే సమ్మె చేస్తామని బెదరించమంటాడు. వర్కర్లంతా సమ్మె నోటీసు జారీచేస్తారు. బాబుకు, దివాను యీ విషయం తెలియజేస్తాడు. చిన్నయితే దమ్మిడీ ఇవ్వకుండా నెగ్గుకు రాగలడని బాబు సవాలు చేస్తాడు. చిన్నను పిలిపిస్తాడు. కాని చిన్న బోనసివ్వడం న్యాయమంటాడు. మరి బాబు సవాలో? వర్కర్లంతా తన గుప్పిట్లో పెట్టుకోవాలని, చిన్న వాళ్లకు నాయకుడవడానికి బాబు ప్లాను వేస్తాడు. ఆఫీసులో ఇద్దరూ పోట్లాడుకుంటారు. చిన్న వర్కర్లవైపు నిలుస్తాడు. పర్యవసానం బోనసు ఇప్పిస్తాడు, వర్కర్లకంతా చిన్న యిప్పుడు నాయకుడు, దేవుడు,

చిన్నలో హఠాత్తుగావచ్చిన మార్పుకి బాబు కలవర పడిపోతాడు. మనిషి వణికిపోతాడు. ఆ కోపంలో హార్బరులో పనిచేస్తున్న సింహాల్ని తల చితగ్గొడతాడు. వర్కర్లంతా ఎదురు తిరుగుతారు పార్వతి దెబ్బకు దెబ్బతియ్యమంటుంది. కాని చిన్న, బాబును తప్పించి ఇల్లు చేర్పిస్తాడు. పార్వతి వర్కర్లందర్నీ రెచ్చగొడుతుంది. చిన్న, బాబుతో క్షమాపణ చెప్పిస్తానంటాడు.

రాత్రి పన్నెండు గంటలకు సమ్మె ప్రారంభం. ఎటూ తేల్చుకోలేని పరిస్థితుల్లో బాబును దివాను మరీ రెచ్చగొడతాడు (చిన్నతనకు శత్రువుగా నిలబడేకంటే చస్తే సంతోషిస్తానంటాడు.) అదునుకోసం చూస్తున్నదివాను అనుచరుడు కొండయ్యతో గూడుషఠాణి జరుపుతాడు. జగదాంబ యిదంతా తెలుసుకొని ఆఖరుసారిగా చిన్నను కలుసుకొని అంతావిని, ధర్మంవైపే మొగ్గుతుంది. పద్మకూడ కడసారిగా చిన్నను హెచ్చరిస్తుంది. పార్వతి మనస్సు మారుతుంది. అపార్థం చేసుకున్నందుకు చిన్నను క్షమాపణ కోరుకుంటుంది. వెళ్ళవద్దని బ్రతిమాలుకుంటుంది. కాని చిన్న తన పట్టు విడువడు. ఆఖరిసారిగా పార్వతి ఆలయానికి పరుగుతీస్తుంది. ప్రార్థిస్తుంది.

అర్ధరాత్రి వూరేగింపు చిన్న నాయకత్వాన బయలుదేరింది. అంతా (బాబు) బంగళా సమీపించారు. ఒక్కసారిగ విరుచుకు పడబోయారు కాని చిన్న వాళ్ళని ఆపాడు. బాబు తన అనుచరులతో మేడదిగి వచ్చాడు. ఆఖరుసారిగా బాబు హెచ్చరించాడు. చిన్నకూడ ఆఖరిసారిగా బాబును వేడుకున్నాడు. కాని ఇద్దరూ, తమ తమ పట్టుదలలను వదులుకోలేక పోయారు. బాబు పడిలెక్కపెట్టేముందే రివాల్వరు పేలింది. చిన్నా, అమ్మా అన్న కేకతో తల్లి జగదాంబ పరుగున వచ్చింది. బాబు ఆదరిపడ్డాడు. మంచికీ, మానవత్వానికీ, ధర్మానికీ, న్యాయానికీ ప్రతిరూపమైన చిన్న ఏమయ్యాడు?


మిగతా కథ వెండి తెరపై చూడండి.

పాటలు

★

పాట నెం. 1.

రచన : సి. నారాయణరెడ్డి   పాడినవారు : సుశీల, ఘంటసాల బృందం



వర్తకి : కలకల నవ్వే
వయసుంది
కావాలన్నా దొరకంది
తీసుకో తీసుకో
తీయ తీయగా దోచుకో

బృందం : తీసుకో తీసుకో
తీయ తీయగా దోచుకో

చిన్న : కల కల నవ్వే
వయసుంటే
కళ్లెంవేసే వాడువుంది
కాచుకో కాచుకో దోచే దొరనే దోచుకో

బృందం : ఊం– కాచుకో కాచుకో దోచేదొరనే దోచుకో –

వర్తకి : చిగురులాంటి లేత వలపు – చెదరకుండ కవ్విస్తావా
పొగరెక్కిన గుఱ్ఱంలాగ–ఎగురుతుంటె లాలిస్తావా లాలిస్తావా

బృందం : పొగరెక్కిన గుఱ్ఱంలాగ–ఎగురుతుంటె లాలిస్తావా లాలిస్తావా

చిన్న : చిగురు వలపు మెత్తగ దూసి– పొగరుంటె మచ్చిక చేసి –
కనుసన్నల ఆడిస్తా–కౌగిటిలో బంధిస్తా

బృందం : కనుసన్నల ఆడిస్తా కౌగిటిలో – బంధిస్తా

వర్తకి : ఓ హో హో... ఓ....

చిన్న : కల కల నవ్వే వయసుంటె– కళ్ళెంవేసే వాడువుంది
కాచుకో కాచుకో దోచే దొరనే దోచుకో....



నర్తకి : కల కల నవ్వే
వయసుంది -
కావాలన్నా
దొరకందీ
తీసుకో తీసుకో
తీయ తీయగా
దోచుకో....

బృందం : హేయ్....
హేయ్....
హేయ్....

నర్తకి : ఓ.... .... ఓ.... .... ఓ.... ....
బృందం : హేయ్.... హేయ్.... హేయ్
చిన్న : ఓ.... .... ఓ.... .... ఓ.... ....

పాట నెం. 2.

రచన : ఆత్రేయ

పాడినవారు : ఘంటసాల



చిన్న : తెల్లవారెను కోడికూసెను
దిక్కులన్నీ తెలివి మీరెను
సెందురూడా నిదరపో,
నిదరపో !
సుప్పనాతి సూరుడొచ్చెను
సుక్కపడుచూ
సోలిపోయెను
అందగాడా నిదురపో.

నిదరపో - సెందురుడా నిదరపో, నిదరపో....
అందగాడా నిదరపో, నిదరపో....
ఆడుకుంటివి తెల్లవార్లూ - అలసిపోయెను ఎన్నెలొళ్ళూ
నలిగిపోయిన కలువకన్నె - ముసుగుతన్ని ముడుసుకుందీ



సెందురూడా విదరవో,
విదరవో – అందగాడా
విదరవో, విదరవో
సెంగావి సీరకట్టి సెందనాలు
సెరగునింపి – సెంప సెంపన
సెంపు పొదిగి
సిందులాడె సిగ్గుకోటి –
సెంపసెంపన సెంపు పొదిగి–
సిందులాడే సిగ్గుకోటి
కాసుకున్నదీ కలువ సిన్నది – కన్నెమనసేకట్న మన్నదీ
సెందురూడ మేలుకో – మేలుకో....
అందగాడా మేలుకో – ఏలుకో.... మేలుకో.... ఏలుకో

పాట నెం. 3.

రచన : ఆత్రేయ   పాడినవారు : శాంతకుమారి



జగదాంబ :

వయసు పెరిగినా మనిషి ఎదిగినా
మనసు ముదరనంతవరకు
మాసిపోదు పసితనం మాసిపోదు పవిత్రతనం
చిన్ననాడు జోలపాడి ముద్దు తీర్పలేదనీ
ఇన్నేళ్ళు నా కోసం వున్నావా పాపడుగా
ఆశగా మనుమడికై దాచుకున్న పాటను
అమ్మగా పాడతాను నానమ్మను చేయరా
నన్నూ నానమ్మను చేయరా... ॥వయసు॥

తన్నవారు ఒక్కడూ
తన్నువంటివాడొకడూ
కలిమికన్న మీ చెలిమే
కరగిపోని కలిమిరా
మనసు నింత మంచిగా
మలినమేమి సోకకా
నిలుపుకోగలవు నీవు
నిజముగా దేవుడవు -
నిజముగా దేవుడవు....

॥వయసు॥



పాట నెం. 4.

రచన : సి. నారాయణరెడ్డి

పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి



రాణి ; నువ్వు కావాలి - నువ్వే కావాలి
రేయి పగలు లేత వగలు
రెప రెపలాడాలి

॥నువ్వు॥

అందీ అందక ఒరగాలి
ఆశల అంచులు పెరగాలి
కేలు చాచి - ఈలవేసి
కెరటంలా విరగాలి....

॥నువ్వు॥

కొత్తగా జతకూడాలి మెత్తగా వస్తుచూడాలి
మనసులోని మధువులన్నీ మత్తుగా చవి చూడాలి.... ॥నువ్వు॥

వయసు మొగ్గలు వేయాలి -
సొగసులే విరబూయాలి
విలువలేని వలపులన్నీ -
చిలిపిగా పెనవేయాలి ...



||నువ్వు||

పాట నెం. 6.

రచన : ఆత్రేయ

పాడినవారు : సుశీల



పార్వతి :

తలుపు తలుపు తలుపు తెరూ
వలపు వలపు పిలుపు వినూ
తలుపు తెరూ తలుపు తెరూ పిలుపు విను
పిలుపు వినూ పిలుపు విను తలుపు తెరూ
తలవాకిట నిలచినాను చూడూ
తొలిసారిగ పిలిచినాను నేడూ...||తలుపు||
వల్లని కనుపాపలోనా నీ
చల్లని హృది పీఠలోనా
తలను దాచుకోనీరా -
తగిన దావనే లేరా ....
||తలుపు||



కల్ల కపట మెరుగనీ పీకళ్ళూ -
కాపురమూ లేని ఇల్లూ
వలపు జల్లు చిలికి అలికి -
కలల ముగ్గు పెడతానూ....
||తలుపు||

నులి వెచ్చని వెన్నెలలో - అరవిచ్చిన మల్లెలతో
తొలి ముచ్చట ఏరువాక - పిలిచింది బిడియపడక ॥తలుపు॥

పాట నెం. 6

రచన : ఆత్రేయ

పాడినవారు : సుశీల, ఘంటసాల



పార్వతి : మనసూ మమతా మనిషికి
యిచ్చి - మనిషికి
మనిషినే శత్రువు చేసే
రాగంకన్నా త్యాగం గొప్పని
చల్లని నిప్పును రగిలించి
రగిలించి
నాటకమాడుట నీ లీల -
నలిగి నసించుట
మా పాలా ....
ఈ పాపంఫలితం ఎవ్వరిదీ -
ఓ భగవాన్ నీదీ .... నీదీ

దేవు : ఈ పాపం ఫలితం ఎవ్వరిదీ-
ఓ భగవాన్ నీదీ ....నీదీ...
పరిహాసానికి ఏదో అన్నది-
ప్రళయంగా ఇటు ముగిసినదీ
ప్రణయ జీవులను విడదీసి-
ప్రతుకుల బద్దలు చేసినదీ
॥ఈ పాపం॥



దివ్య : నాకున్నది ఒకటే హృదయం - అది చేసినదొకటే స్నేహం
నే నెరిగినదొకటే ధర్మం - అది చూపిన దొకటే మార్గం
ఏ శోకన్నులు కన్నీరైనా - ఏ కలలే కరిగి పోయినా....
॥ఈ పాపం॥

పాట నెం. 7.

రచన : దాశరథి పాడినవారు : సుశీల

పద్మ : గుండె ఝల్లు మన్నదీ అందె ఘల్లుమన్నదీ
మూగ మనసు పరవశించి పాడమన్నదీ
నాట్యమాడ మన్నదీ .... ॥గుండె॥



ఇన్నాళ్ళకు కలిగినది
యీ తొలిహాయి
అమావాస్య చీకటిలో
వెన్నెల రేయి
ఎన్నాళ్ళకు విన్నాను
నీ తొలి పిలుపు
విదురించిన కోరికలకు
యిదే మేలుకొలుపు
॥గుండె॥



వలపు తెలుపు వేళలో
పెదవి కదలదూ
కనులు కలుపు
కేళితో సిగ్గు వదలదూ
మనసే పులకరించే
తనువే జలదరించె
కోరిక రెక్కవిప్పి
ఎక్కడికో ఎక్కడికో
ఎగిరిపోయెనూ
॥గుండె॥

చెక్కిలితో ఒక చెక్కిలి చేరును నేడూ
నా సిగలో విరజాజులు నవ్వును నేడూ
కౌగిలిలో ఒక స్వర్గం పూగును నేడూ
నా పెదవుల నవమధువులు తొణుకును నేడూ ॥గుండె॥



టెక్నీషియన్లు

కథ, మాటలు :	ముళ్లపూడి వెంకటరమణ
పాటలు :	ఆత్రేయ, దాశరధి,
	సి. నారాయణరెడ్డి
సంగీతం :	కే. వి. మహాదేవన్
ఛాయాగ్రహణ దర్శకుడు :	పి. యస్. సెల్వరాజ్
కళ :	యస్. కృష్ణారావు
	వి. సూరన్న
నాట్యం :	తంగప్ప
కూర్పు :	యన్. యం. శంకర్
ప్రాసెసింగు :	యస్. రాజన్న
మేకప్ :	చౌదరి
దుస్తులు :	యం. రామారావు
	కె. సూర్యారావు
ప్రొడక్షన్ :	ఇ. సి. హెచ్. సూర్యనారాయణ
	చిల్లకూరి రమణారెడ్డి
	పేరి పార్థసారథి
స్టిల్సు :	సత్యం, రామస్వామి
	(జై హింద్ స్టూడియోస్)
స్టూడియో :	సారథి స్టూడియోస్
	హైదరాబాద్
సహకార దర్శకుడు :	వి. వి. సుబ్బారావు (అబ్బి)
నిర్మాత :	వి. వెంకటేశ్వర్లు
దర్శకత్వం :	పి. పుల్లయ్య

— శ్రీ ఫిలింస్ రిలీజ్

తారాగణం:

నాగేశ్వరరావు

జగ్గయ్య

సావిత్రి

శాంతకుమారి

కాంచన

గిరిజ

గీతాంజలి (గెస్టు)

సుకన్య (గెస్టు)

గుమ్మడి

రేలంగి

చదలవాడ


అల్లు రామలింగయ్య

జగ్గారావు - శివరామకృష్ణయ్య

రావి కొండలరావు - పెరుమాళ్లు

ఏ. వి. సుబ్బారావు (జూ.)

'స్వతంత్ర', విజయవాడ-4. పాటల పుస్తకం వెల : 10 పై.


ప్రాణమిత్రులు